# బాలాంత్రపు ఉపనిషత్తు

శతకత్రయి

*



- బాలాంత్రపు శతకము
- సుగుణకిరణాలు
- హేమన పజ్యాలు

*

బాలాంత్రపు కిరణ్ సుందర్

# బాలాంత్రపు శతకము

1. రచనలు సారస్వతములు,
రచయిత బ్రహ్మాణి, నేను వ్రాయసగాడన్!
రచియించి వ్రాయమను తా
వచియించిన రీతి నన్ను బాలాంత్రపు రే!

2. లీలగ, కరుణామయముగ,
ఫాలాక్షుడు కవికి చెవినిపడ నూదిన దీ
సాలోక్య భూతిదాయిక
బాలాంత్రపు టుపనిషత్తు బాలాంత్రపు రే!

3. హృదయాంతరిక్ష మందున
చెదరక మితిలేక మార్పుచెందక నెపుడున్
ముదమున "నే" నను ఎఱుకై
పదిలముగా వెలిగి తీవె బాలాంత్రపు రే!

4. ఎవరికి దేవుడు కావా
లెవరికి వేదాంతచర్చ లెవరికి ఆత్మా
ర్జవరతి, మౌనమ్మెవరికి,
భవరణ మది సలుపుదాక బాలాంత్రపు రే!

5. జగమునకు తండ్రి యాతడు,
చిగురించిన ప్రాణికోటి చేతన తనచే!
అగుపించునదియు 'అహము'ను
భగవంతుడె, వేరు లేదు బాలాంత్రపు రే!

26. తలచిన తా నొక టిచ్చుట
తలచును వే రొక్క టచట దైవము; విభునే
తలచెడివారు కృతార్థులు -
ఫలచింతాముక్తు లగుటఁ బాలాంత్రపు రే!

27. మత మన్నది కొండొక అభి
మత మగునేకాని వేదమంత్రము కా, దీ
మతముల పట్టుకు నౌదురు
బ్రతుకున సతమత మదేల బాలాంత్రపు రే!

28. పితరుల దీవెన లందిన
ఇతరుల మదినెంచి వేడ నేటికి, మనపై
సతతము రక్షణ పితరులె,
ప్రతిదివసము వారిఁ దలతు బాలాంత్రపు రే!

29. బ్రతికిన నాలుగు దినములు
వెత లెన్నక, భోగములకె వెచ్చించక, ఏ
మతముల చెఱఁబడక, జగత్
పతినే వలచుము తరింప బాలాంత్రపు రే!

30. దేవళమగు నీ గుండియ,
దేవుడు నీ ఆత్మ; నీవె దివ్వెగ నితరా
త్మావళి వెలిగించిన దీ
పావళి విలసిల్లు నీకు బాలాంత్రపు రే!

61. ఎంతటి సంపద గల్గిన
నంతటి తాపత్రయంబు లంతటి మమతల్,
స్వంతత నంతము జేయక
వంతల బాయంగ నౌనె బాలాంత్రపు రే!

62. చింతలు మది నంటి నపుడు
చింతితు డెవ డంచు చింతజేయగ, లో నా
గంతకుడు రిక్తుడై, తన
వంతును కోల్పోయి గిట్టు బాలాంత్రపు రే!

63. ఆనంద ముండు నీలో,
దైనందిన గతుల వస్తుతః లేనిదగున్
సానందుడవై పరవ
స్త్వానందము వెదుకు దేల బాలాంత్రపు రే!

64. మన సొక మాయాదండము,
తనువన్నది వాహనమ్ము, తక్కిన వన్నీ
మనుగడకు పట్టుగడ, నీ
వనుకొనకు మి వేవి సామి! బాలాంత్రపు రే!

65. అన్యముల వేట విడి, అ
న్యోన్యముగా హరిపరాయణుడవై, అహమున్
సన్యసిలి సంతసిల్లుము
వన్యాశ్రమవాసి పగిది బాలాంత్రపు రే!

116. అదిలేక ఉండలేనను
ఇదియున్, అది పొందితీర నేదైనను చే
యుదునను తప్పనిసరియున్
స్వదహరమున కారుమబ్బు బాలాంత్రపు రే!

117. చెప్పెడిది చెప్పవలసిన
యప్పుడె చెప్పంగవలయు ననుకూలముగన్;
చెప్పుట యప్పుడు తప్పిన
వప్పులు తప్పంగ బోవు బాలాంత్రపు రే!

118. వినవలయు నెవరు చెప్పిన
మనమంచికి చెప్పినపుడు మరుమా టనకన్
మనహితము చెప్ప నోతురె
పనిగట్టుకు కానివారు బాలాంత్రపు రే!

119. దేవునికి నీకు నవినా
భావమ్మగు నిత్యదివ్య బంధము పొసగున్;
దైవమును నువు మరచినను
వావిని తా వదలలేడు బాలాంత్రపు రే!

120. కనిపించునది ప్రపంచము,
కనిపించక దాగియుండు గారడి యతడే,
కనులకు జగ మాతడు, క
ల్పనకు జగత్కారణమ్ము బాలాంత్రపు రే!

1. అంతవంత మీ అహంత, ఇద్దీనినే
నేను నే నటంచు నిమురు కొనకు
అసలు నే ననంతకాత్మ నం చెరుగుమా
సూక్తి నాచరించు సుగుణకిరణ!

2. సొళ్ళుకబురు లాడి పోకుల పొరలాడి
పగలు రేయి వట్టి వగలుకూడి
అదియె బ్రతు కటంచు మది నెంచబోకుమా
సూక్తి నాచరించు సుగుణకిరణ!

3. గొప్ప చదువు చదివి కోటలో పాగా ధ
రించి భువనమెల్ల సంచరించి
సిరి గడించి అందు చిక్కడిపోకుమా
సూక్తి నాచరించు సుగుణకిరణ!

4. నీకు నొప్పి కలుగ నీ కెట్టు లుండునో
పరుల కట్లె యంచు ఎరిగి మనుము,
ధర్మములకు పరమధర్మ మ్మిదే సుమా
సూక్తి నాచరించు సుగుణకిరణ!

5. సత్యవస్తు వీవు నిత్యాత్మధని వీవు
సుఖము బిచ్చమెత్తి స్రుక్క నేల
ఆత్మరసము చేది ఆనంద మందుమా
సూక్తి నాచరించు సుగుణకిరణ!

36. సిరి గడించు శేమి చెడుపోక డవబోదు
దురుపయుక్త ధనమె దూషితమ్ము
లేనివాడు భువిని దాని కాలేడయా
సూక్తి నాచరించు సుగుణకిరణ!

37. ఇహమునందె నీదు సహజీవులకు మైత్రి
నిచ్చిపుచ్చుకొనుటె ఋతయుతమ్ము
పరము తలపెగాని పణముకానిది సుమా
సూక్తి నాచరించు సుగుణకిరణ!

38. హైందవులును లేరు హైందవేతరులునున్
పేర్లెగాని వస్తుభేద మేది?
ప్రాణు లొకరె, వారి ప్రభువొక్కడే సుమా
సూక్తి నాచరించు సుగుణకిరణ!

39. పతికి పత్ని తోడు పత్నికి పతి తోడు
వారిసుఖమునందె వీరిసుఖము,
సుఖముకోరువారు సుఖపెట్టవలె సుమా
సూక్తి నాచరించు సుగుణకిరణ!

40. హితము చెప్పువారలే ఇట నీవారు
వీరిఁ వెక్కిరింత వెర్రితనము
హితముకోరువాని వెతుకాడవలె సుమా
సూక్తి నాచరించు సుగుణకిరణ!

71. తరుణగరిమ లేల పరిమాణవిధు లేల
ఈశ్వరుని తలప అహేతుకముగ?
హేతుచింతకులకె మోతాదులును సుమా
సూక్తి నాచరించు సుగుణకిరణ!

72. ముఖము రకరకముల ముస్తాబు సేతువు,
అసలునీవు లోన మసలుచుండ;
డెందచందమునకు సౌందర్య మలదుమా
సూక్తి నాచరించు సుగుణకిరణ!

73. శివునియందు పుట్టి, శివునిలో జీవించి,
శివునియందె డిందు చింత వీవు:
శివములాడి చేర్పు చెడగొట్టుకోకుమా
సూక్తి నాచరించు సుగుణకిరణ!

74. ఎవరి కర్మ వారె సవరించుకొని వత్తు,
రొకరి నుద్ధరించు ఊహలేల?
నీ సమయము మించనీక మేల్కాంచుమా
సూక్తి నాచరించు సుగుణకిరణ!

75. రాజకీయ మేల రాచకార్యము లేల
ఫేసుబుక్కుపురుగు ఊసు లేల
ఈశ్వరుండు పొంచ ఏకాంత సేవకై
సూక్తి నాచరించు సుగుణకిరణ!

91. మాట లల్లుకొలది మాయ నల్లుచునుందు,
వందు నీవె చిక్కుపడుదు వకట!
మౌనమందె గాని మాయ మాయదు సుమా
సూక్తి నాచరించు సుగుణకిరణ!

92. సొంతతలపు లీను సుఖదఃఖముల రెంటి,
నెపుడు సుఖమొ, దుఃఖ మెరుగ మెపుడొ
చిరసుఖప్రదాత శివచింతనమె సుమా
సూక్తి నాచరించు సుగుణకిరణ!

93. పలుక నితర మేల, వల్లించు వేదముల్,
వేదమందు లేని దేది గలదు?
వేదమాత నిత్యవిశ్వగర్భిణి సుమా
సూక్తి నాచరించు సుగుణకిరణ!

94. ధ్యాస నచ్చ టుంచి శ్వాసించుచు శమించి
హంస యనగ సోహ మనగ వినుచు
మనసు డిందుచోట మణిగిపోవలె సుమా
సూక్తి నాచరించు సుగుణకిరణ!

95. జ్ఞాన మందినంత తా నెల్లెడల నిండు,
భక్తియందు తాను రిక్త మగును,
భక్తిభావనమ్మె ముక్తిసౌఖ్యము సుమా
సూక్తి నాచరించు సుగుణకిరణ!

# హేమన పద్యాలు

1. మనిషి నెపుడు లాగు మాయాప్రపంచమ్ము
తనదు సహజ ధృతిని తనియనీక
తాను వెదకు సుఖము తనలోనె పొంచదే
విశదకిరణసోమ వినుర హేమ!

2. తలపులకును మునుపు తచ్చాడు ఉనికీవు
ఋతము రూపుదాల్చు ఎరుక వీవు
పరుల కగపడేటి నరమాత్రు డవుకావు
విశదకిరణసోమ వినుర హేమ!

3. జగము నందు స్త్రీని, మగవాని పుట్టించి
తనను సగము చేసి కొనె నొకండు
ప్రణయ మాడు తిరిగి పరిపూర్తి నందగా
విశదకిరణసోమ వినుర హేమ!

4. పనుల చక్కబెట్టు పనికాడ నేనని
తలచు నరుడు పనుల ఫలము నంది -
ఫలము లిచ్చు చెట్టు ప్రారబ్ధమే గదా
విశదకిరణసోమ వినుర హేమ!

5. మంచి యేది చెడ్డ మరియే దటంచును
మతికి తోచి నట్లు మనగ రాదు
ప్రతిది తెచ్చిపెట్టు పర్యవసానము
విశదకిరణసోమ వినుర హేమ!

36. కడు నిశీధినుండి పుడికి నీ చేతిలో
ట్రతుకు పెట్టె భవుడు బయటపడగ,
ఇంత బ్రతుకు బ్రతికి ఇది మరువ నగునే
విశదకిరణసోమ వినుర హేమ!

37. నిన్ను దింపి తాను నీ కూడనే వచ్చి
అంతరాత్మరూపు నడగె శివుడు,
అంతరాత్మ కూత అణగించ రాదయా
విశదకిరణసోమ వినుర హేమ!

38. బాల్య మందు నున్న, వార్ధక్య మే యైన,
నరుడ వైనగాని, నారి వైన,
ముందు ఆత్మవిద్య, ముచ్చట్లు వెనకాల
విశదకిరణసోమ వినుర హేమ!

39. అప్పు సరిగ తీర్చి, ఆడిన మాటుంచి,
తక్కు పనుల నెల్ల చక్కబెట్టి,
తుష్టి నుండకున్న దొరకునే మౌనమ్ము
విశదకిరణ సోమ వినుర హేమ!

40. పని యొకటిని జేసి ఫల మింకొకటి కోర
వరము నీయ విభుని వరస కాదు,
నీదు కర్మఫలమె నీ కిచ్చు నా దాత
విశదకిరణసోమ వినుర హేమ!

76. మనసు నధిగమించి మౌనమందుందురు
శాంతచిత్తు లాత్మసంతసమున,
మౌన మధిగమింతు రానందమును పంచ
విశదకిరణసోమ వినుర హేమ!

77. మరుగుపడిన జన్మ, మరుజన్మ లను చింత
మౌనమందు మౌనమై లయించు,
చేతనున్న జన్మ చెందు జీవన్ముక్తి
విశదకిరణసోమ వినుర హేమ!

78. నీకు చేరువౌను నీ అహంస్మృతికన్న
రంగసామి, అంతరంగయామి -
ఆత్మ మనసు"కివలె", "అవల" కా దున్నది
విశదకిరణసోమ వినుర హేమ!

79. విత్త మందువారు విక్రయ మగువారు,
ఉన్న స్వేచ్ఛ నమ్ముకున్నవారు,
ధనపు గొలుసు తెగినతరువాతనే ముక్తి
విశదకిరణసోమ వినుర హేమ!

80. అహమె బ్రహ్మయంచు విహరించు నద్వైతి,
ద్వైతి మ్రొక్కు బ్రహ్మ దైవమంచు,
బ్రహ్మ యెవ్వరైన ప్రారబ్ధమున కేమి
విశదకిరణసోమ వినుర హేమ!

136. బ్రహ్మవిద్య కాదు పరతత్వ మెరుగుట,
తన్నెరుంగ పరము తానె తెలియు,
దైవ ముండు చోటు తనవెన్కనే గదా
విశదకిరణసోమ వినుర హేమ!

137. పద్యమునకు మొద్దుబారుట శాస్త్రీయ
గానమునకు బధిరులైనయట్లు,
వేదములను శిథిలవిజ్ఞాన మన్నట్లు
విశదకిరణసోమ వినుర హేమ!

138. సూర్యు డుదయమైన సూర్యోదయమ్మౌను,
నీవు లేచినపుడె నీ కుదయము,
నీవు మేలుకొనక నీ రేయి కడచునే
విశదకిరణసోమ వినుర హేమ!

139. జన్మకారకుండు, జననీసహచరుండు,
మాయనుండి కాచు నాయకుండు,
తండ్రి కానుపించుదైవమే గదటయా
విశదకిరణసోమ వినుర హేమ!

140. మాధవునకు అహము మదుపుపెట్టినగాని
భాగ్యలక్ష్మి కృపను బడయలేరు,
దొరకు దొరకకున్న దొరసాని దొరకునా
విశదకిరణసోమ వినుర హేమ!

# భక్తివృత్తాంతం

1. మదిలో కల్పన లెన్ని యున్న, వెనుకన్ మౌనమ్ముగా నుండు సత్
పదమే నేనని నే నెరింగన, చిదాభాసమ్ము భాసింపకే
పదముల్ భాసిలు నీ అనంతహృదయప్రాకారమున్ డిందు; నీ
హృదయమ్మే హృదయమ్ము నాదియు కదా హృల్లేఖలింగేశ్వరా!

2. కలికాలంపు ప్రలోభముల్ విడచి, రాగద్వేషజాలంబునన్
తలపుల్ చిక్కుపడంగనీయక, సమాధానంబునన్ నిల్చి, యే
ఫలముల్ కోరగబోక, శాంతి నెలకొల్పంగన్ భువిన్ నీకు నే
జలజాతమ్ముల నర్పణమ్మిడుచు పూజల్ సేతు లింగేశ్వరా!

3. తనువున్ స్వస్థముగాగ నుంచెదను సత్త్వాహార్యమే పథ్యమై,
దినముల్ పండువులన్నరీతి పరితృప్తిన్ నిల్చి జీవించెదన్,
మనమున్ శాంతముజేసి నీదు పదయుగ్మారామ మందుంచెదన్,
జననంబున్ సఫలంబు జేయగ విభో జాగేల లింగేశ్వరా!

4. వేదార్థమ్ములు తీసి లాగను చతుర్వేదుల్ ప్రకంపింపగా,
వేదాంతమ్ముల చర్చలో దిగను నిర్వేదమ్ము కల్పింపగా,
గోదానమ్ములు చేసి పుణ్యములు నాకున్ జేర నాశింప, నీ
పాదాబ్జభ్రమరమ్మునై ప్రణవమున్ పాటింతు లింగేశ్వరా!

5. ఏ వైకుంఠమునందు ఏకడలిపై ఏ దేవు డాసీనుడో,
ఏ వేల్పుల్ శపియింతురో విముఖులై ఏ మంత్రదోషమ్ముచే,

**End of Preview.**

**Rest of the book can be read @**

http://kinige.com/book/Balantrapu+Upanishattu

* * *